# స్పాన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**నెల్లూరు,జూన్ 29,(నవభూమి)::**నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా స్పాన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని సులోచన ఎన్ క్లేవ్ పరమేశ్వరి నగర్ ప్రాంతం దగ్గర మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ముత్తు,వన్ టౌన్ సీఐ కోటేశ్వరరావు పాల్గొని.. స్పాన్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు,నోవా బ్లడ్ బ్యాంక్ సంస్థ ప్రముఖ స్వచ్ఛంద సేవకులు శ్రీనివాసులు రెడ్డిలతో కలిసి లాంచనంగా ఉచిత మెగా రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడారు నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలకు గురై,అలాగే గర్భవతులు బిడ్డను జన్మనిచ్చే సమయంలో రక్తం లేక ఇబ్బందులు పడుతున్నారని.. అంతేకాకుండా తల సేమియా వ్యాధితో ఎంతో మంది చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని.. అటువంటి వారి కోసం ఇటువంటి రక్తదాన శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు.సమాజంలో నేటి యువత అందరూ ముందుకు వచ్చి.. ఇటువంటి రక్తదాన శిబిరాల్లో పాల్గొని.. రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేసిన రక్త దాతలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నీలకంఠం భానుతేజా రెడ్డి,టీం శివాజీ యూత్ ఫౌండేషన్ చైర్మన్ మోపూరు భాస్కర్ నాయుడు, బ్రహ్మాస్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాలాజు నాగమణి, నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరు రాము,ఆగ్నేష్ మల్టీపర్పస్ డెవలప్మెంట్ సొసైటీ లక్ష్మణ్,గార్డెన్ వరల్డ్ అధినేత నవీన్ కుమార్ రెడ్డి,సందాని భాష,పాల్గొన్నారు.



# హెచ్ఎంగా ఉద్యోగ విరమణ చేసిన చేసిన వడ్లపట్ల విజయలక్ష్మికి ఘన సన్మానం



**దెందులూరు జూన్ 29 నవభూమి** ఏలూరు జిల్లాతో పాటు ద్వారకాతిరుమల, దెందులూరు మండలాల్లో ఉపాధ్యాయులుగా హెచ్ఎంగా 40 సంవత్సరాలపాటు ప్రభుత్వ పాఠశాల బలోపేతం ఎంతో మంది విద్యార్థులను క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి వెళ్లే విధంగా విద్యను అందించిన హెచ్ఎం వడ్లపట్ల విజయలక్ష్మి విద్యా సేవలు ఎప్పటికీ ప్రజలు మరువలేరని దెందులూరు మండల స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ వడ్లపట్ల విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం దెందులూరు లోని ప్రైవేట్ కళ్యాణమండపంలో రిటైర్డ్ హెచ్ఎం వడ్లపట్ల విజయలక్ష్మి దంపతులను ఉద్యోగ విరమణ సందర్భంగా దెందులూరు మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులచే ఉద్యోగ విరమణ చేసిన రిటైర్డ్ హెచ్ఎం విజయలక్ష్మిని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయులతో పాటు పలు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు

# 30న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, జూన్ 29 నవభూమి** ఈనెల 30వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.ప్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

# సజ్జా నందు భవానికి రూ.50,000 ఆర్థిక సహాయం

### మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ ఉదారత

### భీమవరం విద్యార్థినికి బాపట్లలో గౌరవంగా చెక్ ప్రదానం

**బాపట్ల, జూన్ 29 (నవభూమి)** మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ బాపట్ల శాఖ ఆద్వర్యంలో జరిగిన సర్వ సభ్య సమావేశం లో భీమవరం లోని శ్రీ విష్ణు ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం చదువుతున్న మెరిట్ విద్యార్థిని సజ్జా నందు భవానిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు రూ.50,000 ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో అందజేశారు.ఈ సహాయం బాపట్ల వ్యవసాయ కళాశాల పూర్వ విద్యార్థినిగా ప్రస్తుతం ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ముత్తవరపు హిమబిందు దాతృత్వంతో సమకూరింది. చెక్కును బాపట్ల జిల్లా విద్యా శాఖాధికారి ఎస్. పురుషోత్తం చేతుల మీదుగా ఘనంగా అందించారు.ఈ కార్యక్రమంలో మానవత సంస్థ చైర్మన్ %ఇతీ% బి. శరత్ బోస్, గౌరవ అధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్, కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అల్లాడి రవికుమార్, సంయుక్త కార్యదర్శి ఎం. సూరిబాబు, కోశాధికారి సిహెచ్ కేశవులు, సంస్థ ముఖ్యులు జి. శాంతారాం, సిహెచ్ సత్యన్నారాయణ, %ఇతీ% కె. విజయ్ కుమార్, ఎం. ప్రసన్న ఆంజనేయులు, ఎల్. వెంకట్రావు, టి. రామాంజనేయులు పాల్గొన్నారు.





# వీరభద్రపురంలో ప్రారంభమైన బెయేర్షెబా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉపవాస పండుగలు



**దెందులూరు జూన్ 29 నవభూమి** పక్కవానిది ఏది ఆశించకుండా పొరుగు వారికి సహాయం చేస్తూ మంచి మార్గంలో దేవునికి ఇష్టమైన రీతిలో భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్గంలో దేవునికి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు దెందులూరు మండలం సోమవారప్పాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం బెయేర్షెబా ప్రార్థన మందిరం బ్రదర్ కే సల్మాన్ రాజు అన్నారు.బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు ఈ ఉపవాస పండుగలు ఆదివారం ఘనంగా వీరభద్రపురంలో బ్రదర్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఏలూరు ప్రార్థనా మందిరం నందు జరుగును. ఈ ఉపవాస పండుగలకు రెండు తెలుగు రాష్ట్రాలలో నుండి అనేక మంది క్రైస్తవ విశ్వాసులతో పాటు దేశ విదేశాల నుండి అనేకమంది దైవజనులు పాల్గొన్నారు .పండుగలలో వాక్యోపదేశం చేయించి రోగుల కొరకు వ్యాధిగ్రస్తుల కొరకు సమస్యల్లో ఉన్న వారి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకలకు దూరప్రాంతాల నుంచి వచ్చి వారు కొరకు వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయించారు. బ్రదర్ సాల్మన్ రాజు







మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను తెలుసుకొని క్రీస్తు మార్గంలో జీవించాలని కోరుకున్నారు. ఈ వేడుకలకు బెయేర్షెబా మినిస్ట్రీస్ లో పనిచేస్తున్న దైవజనులు మరియు విశ్వాసులు దూర ప్రాంతంలో నుంచి వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. క్రైస్తవులు ఈ ప్రార్థనలో వందలాదిమంది పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు

# రాజ్యాంగ చట్టాలకు విరుద్ధంగా కూటమిపాలన

- గ్రామ పాలనకు ప్రాధ్యానత ఇవ్వాలి
- వైసీపీ పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షులు
- బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి ఎద్దవా



**ఆత్మకూరు,నవభూమీ జూన్ 29** కూటమి ప్రభుత్వం రాజ్యాంగ చట్టాలను తుంగలో తొక్కి ఏకపక్షంగా వ్యవహరిస్తుందని, ముఖ్యంగా గాంధీజి కలలు గన్న పంచాయతి పాలనకు మంగళం పాడేలా వ్యవహరిస్తుందని వైఎస్సార్సీపీ పంచాయతీరాజ్ విభాగం ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి అన్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సూచనలతో పంచాయతిరాజ్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రం అందచేసే కార్యక్రమాల్లో భాగంగా పట్టణంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో పలువురు సర్పంచ్లు, నాయకులతో కలిసి ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి రవికుమార్రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కనుచూపుమేర కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు ఉన్న అధికారాలను తుంగలోకి తొక్కి సర్పంచులకు ఎలాంటి సమాచారం లేకుండానే అధికార పార్టీ నాయకులు పనులు నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట అధికారపక్షంలో ఉంటే మరొక మాట్లాడడం కూటమి నాయకులకే చెల్లిందన్నారు. పంచాయితీల పరిధిలో జరుగుతున్న ఉపాధిహామి పథకం పనులు పంచాయతి తీర్మానాలు లేకుండానే అవినీతిమయంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రశ్నించిన వారిపై రెడ్బుక్ రాజ్యాంగం పేరుతో అనగదొక్కాలని చూడడం దారుణం అన్నారు. ఈ ఉపాధి పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపించాలన్నారు. కూలిలకు నకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో వారు అప్పుల పాలవుతున్నారని, ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీల సర్పంచ్ లకు రాజ్యాంగ చట్టప్రకారం ఉన్న హక్కులను కాలరాసేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1150 కోట్లను దారి మళ్లించారని, వెంటనే ఈ నిధులను గ్రామాల అభివృద్ధికి పంచాయతిల్లో జమ చేయాలని కోరారు. ఆర్టికల్ 73, 74 సవరణల మేరకు సర్పంచ్లకు ఉన్న అధికారాలను తిరిగి అమలు చేయాలని ఆయన కోరారు.జీఓ నెం.11 మేరకు ఇప్పటికే గాలిలో ఉన్న 1350 మంది పంచాయతి కార్యదర్శులకు పోస్టింగ్లు ఇచ్చి పెండింగ్లో ఉన్న ఏడాది కాలం నాటి జీతాలను విడుదల చేయాలని ఆయన కోరారు. గ్రామాల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను పంచాయతి స్థానిక నిధుల్లో జమ చేయాలని అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీలకు గౌరవ వేతనాలు పెంచాలని, వాటిని వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.తల్లికి వందనం పథకాన్ని సర్పంచ్ల కుటుంబాలకు వర్తింప చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ఎందరో పేదలైన దళిత వర్గాలకు చెందిన సర్పంచ్ లు తల్లికి వందనం పథకం అందుకోలేని పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం దారుణమన్నారు. ఏడాది కాలానికి టీడీపీ ప్రభుత్వం రెండు హామీలను అమలు చేసిందని, ఇచ్చిన 143 హామీలు అమలు కావాలంటే ఎన్నేళ్ల సమయం పడుతుందోనని ఆయన ఎద్దేవా చేశారు.లోకేష్ సీయం కావాలని కలలు కంటున్నారని, రెడ్ బుక్ రాజ్యాంగంతో అది నెరవేరుతుందా అని ప్రశ్నించారు. ప్రజలు ఇచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇచ్చిన హామీలు నెరవేరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, లేకపోతే ప్రజావ్యతిరేక పెల్లుబికి వారే తిరుగబడే రోజు మరింత దూరంలో లేదని ఆయన అన్నారు. పంచాయతీ వ్యవహారాలపై జరుగుతున్న అవకతవకల గురించి సోమవారం పార్టీ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు సూరం ప్రసాద్ రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు, మాలేపాటి సతీష్, పార్టీ నాయకులు దాడి శ్రీనివాసులునాయుడు, బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, సుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎస్టియు బాపట్ల పట్టణ శాఖ ఎన్నిక




**బాపట్ల-నవభూమి :** బాపట్ల జిల్లాలో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టియు బాపట్ల పట్టణ శాఖను నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాస్ అన్నారు.బాపట్ల జిల్లా ఎస్టియు కార్యాలయంలో జరిగిన ఎన్నికలో నూతన శాఖ కన్వీనర్గా గాలి ముక్తేశ్వరరావు,బాపట్ల టౌన్ మున్సిపాల్ ఎలిమెంటరీ స్కూల్ కో-కన్వీనర్లుగా షేక్ మహమ్మద్ రఫీ,రామకృష్ణాపురం మున్సిపల్ ఎమిలిమెంటరీ స్కూల్ షేక్ ఫజులుద్దీన్,ప్యాడిసన్ పేట మున్సిపల్ ఎలిమెంటరీ స్కూల్ వారిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలని,పట్టణ ప్రాంతంలో జనావాసాలు,కాలనీలు పెరిగిన దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలోని ఆయా కాలనీల్లో నూతన పాఠశాలలో ప్రారంభించాలని ప్రభుత్వాన్నీ ప్రాతినిధ్యం చేశామన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో అర్బన్ ఎంఈఓ పోస్టును మంజూరు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాలలను క్లస్టర్ పాఠశాలలుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర కౌన్సిలర్ గుగ్గిలం ఉదయ శంకర్ మాట్లాడుతూ ఎస్టియు 78 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు మంచి సర్వీస్ అందిస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందిందని పేర్కొన్నారు.జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పివీ నాగరాజు మాట్లాడుతూ ఎస్టియు చేస్తున్న సేవలకు ఉపాధ్యాయులు ఆకర్షితులవటం,సభ్యులుగా చేరటం సంఘ నిబద్ధతకు నిదర్శనం అన్నారు.జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నూర్ భాషా సుభాని మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవలో ఎస్టియు ఎల్లప్పుడూ ముందు ఉంటుందని ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బొంత వెంకటేశ్వర్లు,గవిని శ్రీనివాసరావు,జిల్లా ఆదనపు ప్రధాన కార్యదర్శి ఎన్ బి.సుభాని,బాపట్ల ఎస్టియు అధ్యక్షులు నారాయణమూర్తి,బాపట్ల ఎస్టియు ప్రధాన కార్యదర్శి పీలా శివాంజనేయులు,ఎస్టియు నగరం మండల అధ్యక్షులు టి.శివయ్య,సిహెచ్ శ్రీనివాసరావు,ఏ వి నారాయణ, బాలకృష్ణ,యాడం కోటేశ్వరరావు ,కే.బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అఖండ ఫౌండేషన్ ఆర్థిక సాయం

**బాపట్ల - నవభూమి :** అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్ కోరారు.మండలంలోని యాజలి పంచాయతీ మామిడాలవారిపాలెంలో శనివారం అగ్నిప్రమాదం సంభవించి గృహం దగ్ధమవగా ఇంటి యజమాని మామిడాల ఏడుకొండలకు ఆదివారం బాపట్ల అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో చేజర్ల సతీష్,ఉమ్మారెడ్డి రామారావు,మాడసాని బాలాజీ,జి. ఆంజనేయులు,మామిడాలహనుమంతరావు, నాగేశ్వరరావు, కామేశ్వరరావు, పల్లప్రోలు ఆంజనేయులు,అఖండ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కూచింపూర్‌లో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే చింతమనేని







**దెందులూరు జూన్ 29 నవభూమి** గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులు పారిశుద్ధ పరిరక్షణ మురుగునీరు నిలువ లేకుండా చూడడం త్రాగునీరం అందించడం లాంటి ప్రాధాన్యత కలిగిన వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు ఆదివారంలోని పెదవేగి మండలం కూచిపూడి గోవిందరావు గూడెం లోని డ్రైయిన్లు , రోడ్ల పరిస్థితిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా పరిశీలించారు . కాలనీలో అద్వానంగా ఉన్న డ్రెయిన్ల మరమ్మత్తులను సత్వరమే చేపట్టాలని, అదేవిధంగా కాలనీలోని ఇతర సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు, స్థానిక పంచాయతీ, సచివాలయ సిబ్బందికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆదేశించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సాగర్ సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొప్పన సుధా, తాతా సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈడుపుగంటి అనిల్, బండూరు సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు కొనకళ్ల శివమణి గౌడ్, నెక్కలపూడి సురేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు

# ఆదివారం కొల్లేటికోటలో పెద్దింట్లమ్మను దర్శించుకున్న భక్తులు





**దెందులూరు జూన్ 29 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని చల్లని తల్లిగా పేరుపొందిన కైకలూరు మండలం కొల్లేరు పెద్దింట్లమ్మ తల్లిని ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుండి ఆదివారం కావడంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని అమ్మవారి దర్శించుకున్నారు భక్తులతో అమ్మవారి ఆలయం కిటకటలాడింది కోరిన కోరికలు తీర్చే కలపవల్లిగా పేరుపొందిన కొల్లేటికోటలో ఉన్న శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారు

# సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలి

**బాపట్ల - నవభూమి :** ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని రాష్ట్ర గిరిజన ఉపాధ్యక్షుడు ఏకశిరీ నరసింహారావు అన్నారు.గురువారం బాపట్ల జిల్లా కలెక్టర్ నుండి విశిష్ట సేవా పురస్కార్ అవార్డు అందుకున్న ఇనకొల్లు పోలీసు రావుకి కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ యూనిట్ అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టుకి,బాపట్ల జిల్లా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు.అవార్డును కర్లపాలెం రెడ్ క్రాస్ యూనిట్ సభ్యుల సమిష్ట కృషి వలన సాధ్యపడిరదన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ ప్రతినిధులు పేరలి ధనంజయరావ్,మల్లికార్జున్ రెడ్డి,సురేంద్రబాబు,కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అడ్వకేట్ నక్కల నాగరాజును ఘనంగా సన్మానించిన యాదవ ఆత్మీయులు




**నెల్లూరు,జూన్ 29,(నవభూమి)::**నెల్లూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా నియమితులైన నక్కల నాగరాజు మరియు కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన పుట్టుపోయిన వెంకటేశ్వర్లు, చేవూరు శ్రీధర్ లను ఆదివారం యాదవ ఆత్మీయులు ఘనంగా సన్మానించారు.నెల్లూరు గ్రామీణంలోని స్థానిక కొండాయపాలెం, గొలగమూడి రోడ్డు ప్రాంతంలో ఉన్న యాదవ భవన్ లో జిల్లా యాదవ లాయర్ల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా నెల్లూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నక్కల నాగరాజు, కౌన్సిల్ సభ్యులుగా ఎంపికైన పుట్టు బోయిన వెంకటేశ్వర్లు, చేవూరు శ్రీధర్ లకు పూలబొకేలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా న్యాయవాది నాగరాజు మాట్లాడుతూ యాదవ బంధుమిత్రులకు అవసరమైన న్యాయ సేవలు అందించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.అంతేకాకుండా యాదవ భవనం నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహకారం అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ భవన నిర్మాణ కన్వీనర్ భూమి నాగ కిషోర్,డాక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, మాదాల రాజా,యాదవ సీనియర్ నేత దేవరాల సుబ్రహ్మణ్యం,పెరుమాళ్ళ పద్మజ యాదవ్, యాదవ లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహా టీవీ కార్యాలయంపై దాడికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఖండన

**ఒంగోలు, జూన్ 28** మీడియా కార్యాలయాలపై జరుగుతున్న దాడులను ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తీవ్రంగా ఖండించింది. మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడం కరెక్ట్ కాదని, మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే నిరసన తెలపాలని, ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదని ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ చిన్న కరిముల్లా, ప్రధాన కార్యదర్శి దాసరి సునీల్ అన్నారు. మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యం కాదని, ఇలాంటి సంఘటనలు మీడియా స్వేచ్ఛను అడ్డుకోవడమే అని అన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలంలోని గణపవరం గ్రామంలో గూడూరు వెంకటరామయ్య,కొమ్మినేని రవీంద్రనాథ్ జ్ఞాపకార్థం గూడూరు ఉమామహేశ్వరరావు సహకారంతో హైదరాబాద్ కేర్ విజన్ ఐ హాస్పటల్ వైద్యులు ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో నేత్ర వైద్య నిపుణులు కొండవీటి వెంకటేష్,ఉషాబానులు పాల్గొని 200 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు,కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నీటి సంఘం ప్రెసిడెంట్ గొట్టిముక్కల రఘు,కొమ్మినేని ఉమామహేశ్వరరావు,తిమ్మరాజు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కలెక్టరేట్‌లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల్లో,తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలు అర్జీలను ఇవ్వవచ్చునని తెలియజేశారు.అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు.ప్రజా సమస్యలపరిష్కార వేదిక కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగుతుందని తెలియజేశారు.అలాగే వారి అర్జీలు నమోదు చేసిన అర్జీల యొక్క స్థితికి సంబంధించి సమాచారం తెలుసుకోవడానికి 1100 నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలియజేశారు.

## కోడి పందాలు , జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు-ఎస్సై అప్పల రాజు




**ఏటపాక నవభూమి** :ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో పేకాట కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎటపాక ఎస్సై అప్పల రాజు ఆదివారం పత్రిక ప్రకటన లో తెలిపారు.ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ,జూదాలు,కోడిపందాలు ఎవరైనా నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పేరలిలో 250 మందికి ఉచిత బిపి,షుగర్,ఈసిజి పరీక్షలు




**బాపట్ల - నవభూమి :** మండలంలోని పేరలి గ్రామంలో డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి కాంప్లెక్స్‌లో యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ బెల్లంకొండ శ్రీకాంత్,డాక్టర్ బెల్లంకొండ మాధవి,డాక్టర్ టి.పవన్ కుమార్‌లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో బాపట్ల యజ్ఞ హాస్పిటల్ వైద్యులు 250 మందికి బిపి,షుగర్,ఈసిజి,వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు,సిఈఓ బెల్లంకొండ వెంకటేశ్వరరావు,రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు తిమ్మరాజు వెంకట సుబ్బారావు,మద్దిబోయిన బుల్లియ్య, యజ్ఞ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దారెడ్డిని ఎందుకు అరెస్టు చేశారు



**అనంతపురం జూన్ 29 నవభూమి** మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రికి ఎందుకు రానివ్వడం లేదో పోలీసులు సరైన సమాధానం చెప్పాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఇవాళ పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి అనంతపురం తీసుకురావడంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు ఎవరికి దాష్టికం చేస్తున్నారో.. ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి అధికారికంగా బహిష్కరించారా.. 13నెలలైనా తాడిపత్రిలోకి ఎందుకు రానివ్వడం లేదన్నారు. పెద్దారెడ్డికి ఒక చట్టం.. జేసీ ఇంకో చట్టం ఉందా అని నిలదీశారు. పెద్దారెడ్డి వచ్చేందుకు వీలులేదని ఏమైనా ఆర్డర్ కాపీ ఉందా.. ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఇలానే వ్యవహరిస్తే.. మా పార్టీ క్యాడర్ మొత్తం ఎస్పీ కార్యాలయం వద్దకు వచ్చి కూర్చుంటామని.. ఇదే మా హెచ్చరిక అని వెంకట్రామిరెడ్డి అన్నారు.

### దెందులూరు నియోజక వర్గంలో ఏ ఒక్క వైసీపీ కార్యకర్తను

# వదులుకునే ప్రసక్తి లేదు

**దెందులూరు జూన్ 29 నవభూమి** దెందులూరు వైసిపి మాజీ శాసన సభ్యులు కోఠారు అబ్బయ్య చౌదరి అన్నారు,పెదవేగి మండలం కొండలరావు పాలెం గ్రామంలో ఉన్న వైసిపి క్యాంప్ కార్యాలయం లో అబ్బయ్య చౌదరి దెందులూరు నియోజక వర్గ స్తాయి నాయకుల ,కార్యకర్తలతో మండల స్థాయి,గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు పై విస్తృత స్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు,ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ దెందులూరు నియోజక వర్గం లో వై సి పి పార్టీ నీ బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు,నియోజక వర్గం లోపార్టీ ఓటమి తరువాత వై సి పి కార్యకర్తలు,నాయకులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కున్నారన్నారు, ఇబ్బందులు ఏర్పడ్డాయని ఎవ్వరు నిరుత్సాహ పడవద్దని వై సి పి శ్రేణులకు అబ్బయ్య చౌదరి అన్నారు,కష్టాలోచినప్పుడే పార్టీని వీడకుండా ఉన్న ప్రతి కార్య కర్త ను అబ్బయ్య చౌదరి అభినందించారు,రానున్న కాలం లో కూడా ప్రతి వై సి పి కార్యకర్త కు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని కార్యకర్తల్లో నాయకుల్లో అబ్బయ్య చౌదరి మనో ధైర్యాన్ని నింపారు,మరో నాలుగేళ్ల పాటు నాయకులు కార్య కర్తలు పార్టీ అభివృద్ధి కోసం ఓర్పు సహనం తో పనిచేయాలని అబ్బయ్య చౌదరి పిలుపునిచ్చారు ఈ సమావేశం లో దెందులూరు,పెదపాడు,పెదవేగి, ఏలూరు మండలాల నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# సంక్షేమం, అభివృద్ధి 2 చేస్తున్నాం

- రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు
- జులై2 నుంచి ఇంటింటికి వెళ్లి తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు చెబుతామన్న ఎమ్మెల్యే
- తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం జూన్ 29 నవభూమి** ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళగిరి రాష్ట్ర టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశం, సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. జూలై 2 నుంచి చేపట్టబోతున్న ఇంటింటికి ప్రచార కార్యక్రమం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సందేశం అందర్నీ ఆలోచింపజేసిందన్నారు. ఖచ్చితంగా తాము చేసిన అభివృద్ధి గురించి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వెళ్లి తెలియజేయాల్సిన బాధ్యత మాపై ఉందన్నారు. ఇప్పటికే వైసీపీ నాయకులు అన్ని విధాలుగా దుష్ప్రచారాలు చేస్తూ బురద చల్లే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రభుత్వం ఏడాది కాలంలో సుపరిపాలన అందించామన్న సంతృప్తి మాతోపాటు రాష్ట్ర ప్రజల్లో కూడా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉండకూడదన్న ఉద్దేశంతోనే వైసీపీ నాయకులు రీకాలింగ్ మేనిఫెస్టో వంటి కార్యక్రమాలకు తెర లేపారని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నారని ఇందుకు ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. రాష్ట్ర బడ్జెట్ లోటులో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలను కూడా అమలు చేస్తామన్నారు. జూలై 2 నుంచి ప్రతి కార్యకర్త, నాయకుడు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. అలాగే రాబోయే నాలుగేళ్లలో నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధి





కార్యక్రమాల గురించి కూడా ప్రజలకు వివరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

### ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి సమస్య తీర్చడంపై

# మంత్రి పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి

- అతి త్వరలో తీరనున్న ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు



**అనంతపురం, జూన్ 29 నవభూమి బ్యూరో** ఎన్నో ఏళ్లుగా ఉరవకొండ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్య తీర్చడంపై రాష్ట్ర ఆర్థిక %ఒ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. దీంతో అతి త్వరలో ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయి.గతేడాది జూన్ నెలలో ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొంది.. రాష్ట్ర ఆర్థిక %ఒ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులుగా పయ్యావుల కేశవ్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఉరవకొండ నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడంపై దృష్టి సారించారు. ఉరవకొండ ప్రాంత ప్రజల తాగునీటి సమస్యపై పూర్తి స్పష్టత ఉన్న మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్.డబ్ల్యు.ఎస్, ఇతర శాఖల అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఉరవకొండ పట్టణ ప్రజల తాగునీటి సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జల్ జీవన్ మిషన్ పథకం కింద 21 కోట్ల రూపాయలను ఉరవకొండ తాగునీటి సమస్య తీర్చేందుకు మంత్రి మంజూరు చేయించారు. ఆ నిధులతో పీఏబీఆర్ డ్యాం నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీరు తీసుకువచ్చేందుకు వీలుగా ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి తాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టారు. ఇప్పటికే ఉదిరిపికొండ నుంచి ఉరవకొండ పట్టణానికి చేపట్టిన పైప్ లైన్ పనులు పూర్తి చేయడం జరిగింది. అలాగే ఉరవకొండ మండలం బూదిగవి, వెలిగొండ గ్రామాల వద్ద ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టడం జరుగుతోండగా, వాటి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. మిగిలిన చోట్ల సోమవారం నుంచి ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్మాణం మొదలు పెట్టనున్నారు. వీటితోపాటు ఆయా పక్కన ఉన్న గ్రామాల్లో పలు స్ట్రక్చర్ లు, ఇతర పైప్ లైన్ పనులు కూడా పూర్తికావస్తున్నాయి. త్వరలోనే వాటి పనులు కూడా పూర్తి చేయనున్నారు. ఉరవకొండ పట్టణంలో కూడా ఇప్పటికే 400 కెహెచ్ కెపాసిటీ గల ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. అతి త్వరలో ఉరవకొండ పట్టణానికి తాగునీరు అందించే కార్యక్రమాన్ని వేగవంతంగా చేపడుతున్నారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్నా కూడా ఉరవకొండ నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చడంపై అనునిత్యం మానిటర్ చేస్తున్నారు. ఆర్.డబ్ల్యు.ఎస్, పబ్లిక్ హెల్త్, ఇతర శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ తాగునీటి పథకం పైపులైన్ పనులు శరవేగంగా జరిగేలా ఆదేశాలు ఇస్తూ పనులు పూర్తయ్యేలా మంత్రి దృష్టి సారించారు. క్షేత్రస్థాయిలో ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు కూడా మంత్రి ఆదేశానుసారం జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేస్తున్నారు. దీంతో ఉరవకొండ పట్టణ ప్రజలకు తాగునీరు పూర్తిస్థాయిలో అందనుంది.

## వరాహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన జగన్నాథ స్వామి

**మాడుగుల జూన్ 30 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో జరుగుతున్న జగన్నాథ స్వామి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు జగన్నాథ స్వామి వారు వరాహ స్వామి అవతారం లో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.స్వామి వారి ఉత్సవాలు జూలై 6 వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ అర్చకులు తెలిపారు.



## సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేసిన జాలంపల్లి కూటమి నాయకులు



**మాడుగుల జూన్ 30 నవభూమి :** మండలం లోని జాలంపల్లి రైతు భరోసా కేంద్రం వద్ద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వరి విత్తనాలు కూటమి నాయకులు రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలు , ఎరువులను రైతులు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ గుణమ్మ , జాలంపల్లి మాజీ సర్పంచ్ మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , టిడిపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లా చిన్నా , మాజీ జన్మభూమి కమిటీ మెంబర్ యువ నాయకులు నమ్మి బాలరాజు , బూత్ కమిటీ కన్వీనర్ రామి వరహాలు , కోన చంటి , గోనగాని చిన్నబ్బాయి , నమ్మి వెంకటరమణ , శీరా వరాహాలు , కోన రాజు , గుమ్మడి రాజు , పల్లా రేవతి , రైతులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 51 ఘటాలతో మోద కొండమ్మ అమ్మవారి పండుగ



**మాడుగుల జూన్ 30 నవభూమి :** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ ను 51 ఘటాలతో గ్రామానికి చెందిన భక్తులు నిర్వహించారు.భారీ మేళా తాళాలతో డప్పు వాయిద్యాల తో భారీ మందుగూడు సామాగ్రి తో అమ్మవారి పండుగను నిర్వహించారు.ఆ అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకుని ఘటాలు అమ్మవారికి సమర్పించి , ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించు కున్నారు.ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ ప్రతినిధులతో ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో భక్తులు అధికంగా పాల్గొన్నారు.


## వీఆర్ పురం సొసైటీ చైర్మన్‌గా గొంది చంద్రయ్య ఏకగ్రీవం



**విఆర్ పురం నవభూమి న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు డివిజన్ వీ ఆర్ పురం మండలం సొసైటీ చైర్మన్ గా గొంది చంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గొంది చంద్రయ్య మాట్లాడుతూ వి ఆర్ పురం సొసైటీ చైర్మన్ గా నియమించినందుకు రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మరియు రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసరావు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి గుమ్మడి సంధ్యారానికి వి ఆర్ పురం తెలుగుదేశం పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, రోబోటిక్స్ ల్యాబ్‌లు

**విశాఖపట్నం, నవభూమి:-** ప్రభుత్వ పాఠశాలల్లో రూ.8 కోట్లతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ లేబొరేటరీలు ఏర్పాటు చేయడానికి 'సైయెంట్' సాఫ్ట్‌వేర్ కంపెనీకి చెందిన సైల్ ఫౌండేషన్ ముందుకు వచ్చినట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఎంవీపీ కాలనీలోని తన గృహంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఆ సంస్థ ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకూ 25 వేల మంది విద్యార్థులకు ఆ అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. భీమిలి నియోజకవర్గంలో 28 పాఠశాలల్లో జూలై రెండో వారంలో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. శిక్షణ ఫలితాలు చూసి దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సంస్థ చైర్మన్ మోహన్‌రెడ్డి ఆలోచన చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఏఐ లేబొరేటరీల నిర్వహణ భాగస్వామి గణేశ్,ఫౌండేషన్ ఫైనాన్స్ మేనేజర్ పీవీఎస్ శర్మ పాల్గొన్నారు.



## బాబ్జీ వర్సెస్ మేయర్

**పెందుర్తి, నవభూమి:-** పెందుర్తి టీడీపీలో నెలకొన్న విభేదాలు రచ్చకెక్కాయి. గత కొంతకాలంగా అంతర్గతంగా కొనసాగుతున్న గొడవలు బహిర్గతమయ్యాయి. కార్యకర్తల సమక్షంలో నాయకులు వాగ్వాదానికి దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి. సంస్థాగత కమిటీల ఎన్నిక, నియామకం కోసం స్థానిక వెలమ భవన్‌లో శనివారం పెందుర్తి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జీ అధ్యక్షతన ఎన్నికల పరిశీలకుడు కోరాడ రాజబాబు సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రెడ్డి నారాయణరావు, వార్డు అధ్యక్షుడు వేగి పరమేశ్వరరావు, నగర పార్టీ ఉపాధ్యక్షుడు అవగడ్డ అప్పలనాయుడు, తదితరులు హాజరయ్యారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గండి బాబ్జీ, పరిశీలకుడు కోరాడ రాజబాబులు మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకునేలా కమిటీలు నియామకం జరుగుతుందన్నారు. అనంతరం మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతున్న సమయంలో ఇన్‌చార్జి బాబ్జీ నిలువరించడంతో వివాదం మొదలైంది.టీడీపీ ఇన్‌చార్జి బాబ్జీ వెర్సస్ మేయరు పీలా పెందుర్తి నియోజకవర్గ సమావేశాలకు ఇన్‌చార్జి నుంచి తనకు కనీస సమాచారం లేదని మేయర్ పీలా ఆరోపించారు. 'కార్యకర్తలను సమన్వయం చేసుకునే బాధ్యత మీకు లేదా?, గతంలో ఎమ్మెల్యేగా కూడా చేశారు కదా. మీకంటే ముందే నగర పార్టీ అధ్యక్షుడుగా చేశాను. రాష్ట్ర పార్టీలో పలు పదవులు చేపట్టాను.



## తీరిన గిరిజన విద్యార్థుల కష్టాలు



**దేవరాపల్లి, నవభూమి:-** చదువు కోసం అల్లూరి జిల్లా అనంతగిరి మండలం పినకోట శివారు సొలబొంగి గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థులు పడుతున్న కష్టాలపై విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ చర్యలు తీసుకున్నారు. ఆ రెండు జిల్లాల కలెక్టర్ల ఆదేశాల మేరకు అనకాపల్లి డీఈవో జి.అప్పారావునాయుడు, అల్లూరి జిల్లా సమగ్రశిక్ష సహాయ పథక సమన్వయకర్త (ఏపీసీ)లెఫ్టినెంట్ డాక్టర్ స్వామినాయుడుతో కూడిన అధికారుల బృందం శనివారం సొలబొంగి గ్రామానికి చేరుకున్నారు. గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామంలో 13 మంది విద్యార్థులు ఉన్నారు. వీరంతా 12 ఏళ్లలోపు వారే. మరో నలుగురు బడికి వెళ్లకుండా ఉన్నారు. వీళ్లు చదువుకోవాలంటే ఇక్కడ నుంచి కిలోమీటరు దూరం నడిచి శారదానది ఒడ్డుకు చేరాలి. అక్కడ నుంచి బోటులో అర్ధగంటకు పైగా నదిలో ప్రయాణించి అవతలి ఒడ్డుకు చేరాలి. పుస్తకాల బ్యాగు మోసుకుంటూ రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరాపల్లి మండలం తామరబ్బ ప్రా?థమిక పాఠశాలకు చేరాలి. ఇలా రోజూ పది కిలోమీటర్లు సాహస ప్రయాణం చేస్తుంటారు. వర్షాలు కురిస్తే ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ వివరాలను అధికారులు సేకరించారు. అల్లూరి జిల్లా కలెక్టర్‌తో సమగ్రశిక్ష ఏపీసీ మాట్లాడారు. ఒకటి, రెండవ తరగతి చదువుతున్న 8 మంది కోసం అక్కడే చదువుకొనే విధంగా నాన్‌రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యా వలంటీర్‌ను నియమించి సెంటర్‌ను ప్రారంభించారు. మిగిలిన వారిలో మూడు నుంచి ఐదవ తరగతి చదువుతున్న ఐదుగురు బాలబాలికలను పినకోట, జీనబాడులోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేర్పించడానికి కలెక్టర్ అనుమతించారు. అలాగే మధ్యలో బడి మానేసిన నలుగురిని పినకోటలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. వీరభద్రపేట నుంచి సొలబొంగి వరకు రహదారి నిర్మాణ పనులను గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె.వేణుగోపాల్, ఏఈఈ గణేశ్ యుద్ధప్రాతిపదికన చేపట్టారు. అంతకు ముందు ఆ గ్రామానికి వెళ్లడానికి అధికారులు చాలా కష్టాలు పడ్డారు. బోటులో, కాలినడకన ఆ గ్రామానికి చేరుకున్నారు. వారి వెంట దేవరాపల్లి ఎంఈవో ఉషారాణి, పినకోట, తామరబ్బ సర్పంచ్ గణేషు, రామకృష్ణ, సీపీఎం నాయకుడు కె.గోవిందరావు, తదితరులు ఉన్నారు.

## నాలుగు నెలలుగా తాగునీటి సమస్య



**రాయదుర్గంరూరల్, నవభూమి:-** తాము నాలుగు నెలలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని మండలంలోని వద్రవన్నూరు గ్రామంలోని ఎస్సీ కాలనీ మహిళలు వాపోయారు. ఈ మేరకు వారు శనివారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఆరునెలల కితం శ్రీరామిరెడ్డి పథకం నీరు వచ్చేవని, నాలుగు నెలల నుంచి పంచాయతీ బోర్ నుంచి సక్రమంగా ఇవ్వకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. తాగునీటి కోసం రాత్రి 12 గంటల సమయంలో బిందెలు పట్టుకొని.. వ్యవసాయ పొలాల్లోకి వెళ్లాల్సి వస్తోందన్నారు. తప్పనిపరిస్థితుల్లో ప్రైవేట్ వ్యక్తుల వద్ద రూ. 10 నుంచి రూ. 15లకు బిందె, క్యాన్లతో నీరు కొనుగోలు చేసుకుని తాగుతున్నట్లు తెలిపారు. మొహరం పండుగ వస్తోందని, అధికారులు ఇప్పటికైనా స్పందించాలని శాంతమ్మ, కమలాక్షి, కొల్లమ్మ, రుద్రమ్మ తదితరులు విజ్ఞప్తి చేశారు.

## ఇంద్రకీలాద్రికి రోప్‌వే

**విజయవాడ నవభూమి:-**జగన్మాత కనకదుర్గమ్మను దర్శించుకోవటానికి ఇంద్రకీలాద్రి వచ్చే భక్తుల కోసం దేవస్థాన అధికారులు రోప్‌వే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. గతంలో రెండుసార్లు పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) అధికారులు ఈ ప్రాజెక్టును ప్రతిపాదించగా, ఈసారి మాత్రం శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం అధికారులే తెరపైకి తెచ్చారు. రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దుర్గగుడి ఈవో శీనానాయక్ ఈ ప్రతిపాదన చేశారు. జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ ) పర్వతమాల పథకం కింద దీనిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సీతమ్మవారి పాదాల నుంచి ఇంద్రకీలాద్రిపై ఓం టర్నింగ్ వరకు, తిరిగి భవానీ ఐల్యాండ్ వరకు ఈ ప్రతిపాదన చేశారు. దేవస్థానం, ప్రభుత్వంపై ఖర్చు పడకుండా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో దీనిని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.గతంలో రెండుసార్లు ప్రతిపాదనలు రోప్‌వే ప్రాజెక్టు కోసం గతంలో రెండుసార్లు ఏపీటీడీసీ అధికారులు ప్రతిపాదన పెట్టారు. రాజీవ్‌గాంధీ పార్కు నుంచి దుర్గగుడిపైకి ఒకటి, రాజీవ్‌గాంధీ పార్కు నుంచి దుర్గగుడికి.. అక్కడి నుంచి భవానీ ఐల్యాండ్‌కు రెండోది. కానీ, ఈ ప్రతిపాదనలు పట్టాలెక్కలేదు. మొదటి ప్రతిపాదన ఆగమశాస్త్రానికి విరుద్ధంగా ఉందని వైదిక కమిటీ అభ్యంతరం వ్యక్తం చే సింది. రెండో ప్రతిపాదనకు అలైన్‌మెంట్ అక్కన్న, మాదన్న గుహలపైగా వెళ్తుండటంతో ఆర్కియాలజీ శాఖ అభ్యంతరం తెలిపింది. ఈసారి మాత్రం దేవస్థాన అధికారులు ఎవరికీ అభ్యంతరం లేకుండా ఉండేలా సీతమ్మవారి పాదాల నుంచి ఓం టర్నింగ్ వరకు, తిరిగి ఓం టర్నింగ్ నుంచి భవానీ ద్వీపం వరకు రోప్‌వేను ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు ఇటు వైదిక కమిటీ కానీ, అటు ఆర్కియాలజీ శాఖ నుంచి కానీ అభ్యంతరాలు వచ్చే అవకాశం లేదు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్దదైన దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి ఇటీవల భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రోప్‌వే ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుంది.

### జిల్లా వ్యాప్తంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ

# సేవా కార్యక్రమాలు అభినందనీయం

◆ **రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**



**బాపట్ల - నవభూమి :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా విస్తరించడం అభినందనీయమని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.బాపట్ల పట్టణం కొత్త బస్టాండ్ వద్ద గల ఎకో హౌస్ కాంప్లెక్స్ లో మానవతా స్వచ్ఛంద సంస్థ వారిచే యోగా నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిన యోగ గురువులకు ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమం జరిగిందన్నారు. అమెరికా లోని క్యాలిఫోర్నియా ప్రాంతానికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ జంద్యాల రవి, బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు లు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమెరికా కు చెందిన ప్రముఖ గుండె సంబంధ వైద్య నిపుణులు డాక్టర్ జంద్యాల రవి గుండె జబ్బులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, మానవతా స్వచ్ఛంద సంస్థ ఏర్పడిన అనతి కాలంలోనే బాపట్ల లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా నిస్వార్ధంగా చేస్తున్న సేవలు అభినందనీయం అని కొనియాడారు. వయస్సులో పెద్దవారు, ప్రముఖులు విశ్రాంత ఉద్యోగులు అందరూ కలిసి సేవాదృక్పథంతో డాక్టర్ శరత్ బోస్ సారధ్యంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పేరుతో అందిస్తున్న సేవలు అమోఘం అన్నారు. యోగా శిక్షణలోనూ, యోగాంధ్ర ర్యాలీలలోనూ బాపట్ల ప్రాంతానికి చెందిన ప్రముఖ యోగ గురువులు అల్లాడి రవి కుమార్, ధూళిపాళ్ల శైలజ లు



అద్భుతమైన పాత్ర పోషించి అనేక మందిని యోగా శిక్షకులుగా తయారు చేయటం శుభ సూచకం అన్నారు. ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రిలు పాల్గొనటమే కాకుండా దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిన వైజాగ్ యోగాంధ్ర ర్యాలీలలో సైతం బాపట్ల ప్రతిభను చాటిన యోగా గురువులకు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. డాక్టర్ శరత్ బోస్ జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం లతో కలిసి యోగా గురువులు రవి కుమార్, ధూళిపాళ్ల శైలజ లను దుస్సాలువాలతోను పుష్ప గుచ్చాలతోను సన్మానించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున శుభా కాంక్షలు తెలియ జేశారు. యోగాంధ్ర ర్యాలీలోనూ ముఖ్యంగా బాపట్ల ప్రాంతములో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ప్రముఖ యోగా గురువులు ధూళిపాళ్ల శైలజ కు మాజీ సైనికులు ప్రత్యేకంగా సన్మానించారు. మానవతా



స్వచ్ఛంద సేవా సంస్థ ప్రముఖులలో ఒకరైన వంకాయలపాటి హరిబాబు సలహాల మేరకు ఆస్ట్రేలియాలో ఉంటున్న ముత్తవరపు హిమబిందు పంపించిన యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పేదరికంలో ఉంటూ ఇంజనీరింగ్ నాల్గవ సంవత్సరం మెరిట్ లో చదువుతున్న సజ్జా నందు భవానీ అనే విద్యార్థిని తండ్రి కి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారు అటు మాజీ సైనికులకు ఇటు ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలకు గాను రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి శరత్ బోస్ అధ్యక్షత వహించగా మానవతా స్వచ్ఛంద సంస్థ గౌరవాధ్యక్షులు వంకాయలపాటి హరిబాబు, అధ్యక్షులు హరి ప్రసాద్, కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ సూరిబాబు, కోశాధికారి కేశవులు, శాంతారాం, సత్యనారాయణ, విజయ్ కుమార్, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణా రావు, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, రాంప్రసాద్ రెడ్డి, వెంకట కృష్ణా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# దోమలు బాబోయ్ దోమలు

◆ **ఒకపక్క విద్యుత్ కోత ఒక ప్రక్క దోమలమోత**

**అమలాపురం. జూన్28.(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో దోమల బాబోయ్ దోమలు. దోమలు మో తతో ఆయా మండలాలలో ఏ గ్రామంలో చూసిన దోమల సైర్య విహారం రేయంబవళ్ళు ఒకటే. దోమల మోత ఈ బెడదతో దోమ కాటు కు చిన్నపిల్లల బాలింతలు నుంచి వృద్దుల వరకు దోమకాటు కు మంట దురదలతో నిద్రలేక నానఅవస్థలు పడుతున్నామని జిల్లా ప్రజలు వాపోతున్నారు . గ్రామంలో ఎక్కడ చూసినా పరిసరాలు అపరిశుభ్రతతో ఉండటంతో దానికి తోడు గ్రామాల్లో ఉన్న డ్రైనేజీల్లో దోమల బెడద ఎక్కువ పెరగటంతో ఆ గ్రామాల లో దోమలు వ్యాపించడంతో ప్రతి ఇండ్లలోను దోమల బెడద ఒక ప్రక్క విద్యుత్తు కోతలతో ఉక్కిరి బిక్కిరి తో సతమతమవుతుంటే రేయింబవళ్లు ప్రజలు పడే ఇబ్బందులు వర్ణనాతీతం గా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. పంచాయితీ అధికారులు కానీ వైద్యశాఖ అధికారులు కానీ గ్రామాల్లో వార్డులలో మచ్చుకైనా స్ప్రే చేసిన దాఖలాలు లేవు కనీసం బ్లీచింగ్ . చల్లే నాధుడే లేడని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది గాని పంచాయతీ సిబ్బంది గాని ఆ గ్రామాలలో పర్యవేక్షణ కొరవడైందని ఆశా వర్కర్ల తప్ప ఎవరు ఇంటింటా సర్వే చేసే నాధుడే లేరని గత ఐదు సంవత్సరాల నుంచి ఇదే పరిస్థితి దాపురించిందని ఎవరికి చెప్పుకోవాలి మా వేదన అని మహిళలు వాపోతున్నారు. అధికారులు ప్రసారానికి పరిమిత మయ్యారు తప్ప ప్రజల బాధలు ఎవరూ పట్టించుకోరని ప్రజలు బహబాటంగా విమర్శిస్తున్నారు ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న



రోజులు ఇవి దోమలు కాటుకి రకరకాల వ్యాధు లు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ఇప్పుడున్న పరిస్థితుల్లో అక్కడక్కడ డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ అతిసారతో ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న దాఖలాలు కనిపిస్తున్నాయి సంబంధిత శాఖ అధికారులు ఆయా గ్రామాలలో ఆయా ఇండ్లలో పరిసర ప్రాంతాల్లో పర్యటించి అధికారులు రక్షణ చర్యలు తీసుకుంటే ఈ వ్యాధులు లును అరికట్టవచ్చు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం ఆయా మండలాల్లో ఆయా గ్రామాల్లో తక్షణమే చర్యలు తీసుకుని ఈ దోమల బెడదను అరికట్టవలెనని జిల్లా ప్రజలు కోరుచున్నారు.

### ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల

# పెండింగ్ వేతనాలు చెల్లించండి

◆ **పకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్‌బాబు**



**బాపట్ల - నవభూమి :** పకృతి వ్యవసాయ ఉద్యోగుల పెండిరగ్ వేతనాలు చెల్లించాలని ఏపీ ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు తెలిపారు. పట్టణంలో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగుల జిల్లా నిర్మాణ మహాసభ సీమోన్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల శ్యామ్యూల్ రాష్ట్ర నాయకులు సునీల్, నాగేశ్వరెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులకు గతంలో 12 నెలలుగా వేతనాలు పెండిరగ్‌లో ఉన్నాయని ఉద్యోగులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చంనాయుడు చొరవ తీసుకొని పెండిరగ్ వేతనాలు విడుదల చేయాలని భవిష్యత్తులో వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ఉద్యమాలను ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరంలో కష్టపడి పనిచేసిన వేతనాలు విడుదల చేయకపోవడంతో ప్రకృతి వ్యవసాయ ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేని పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో పిఎఫ్ ఈఎస్ఐ లేకుండా వేతనాలు తీసుకుంటున్న ఉద్యోగులు వీరేనని,హెచ్‌ఆర్ పాలసీ లేని పరిస్థితి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయని ప్రోత్సహిస్తున్న వీరికి ఇబ్బందులు తప్పడం లేదని కనీస సౌకర్యాలు అందడం లేదన్నారు. పనిచేసే చోట ప్రమాదంలో గురైతే హెల్త్‌కార్డు లేని పరిస్థితి ఉందన్నారు. భవిష్యత్తులో వీరి సమస్యల పరిష్కారం ఆందోళన బాట పడుతున్నామని తక్షణమే 12 నెలల వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగాలు గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఎపి ప్రకృతి వ్యవసాయ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ బాబు తెలిపారు. జిల్లా సలహాదారులుగా శ్యామ్యూల్, శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షులు రహేల్ రావ్, అధ్యక్షులుగా సిమన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా సుధారాణి, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఏడుకొండలు కోశాధికారిగా భారతి ఆఫీస్ బేరర్స్‌గా సంధ్యారాణి, వెంకట రెడ్డి, నాగేశ్వరామ్మ, విజయ్ కుమార్, శిరీష, సౌజన్య 15 మంది కమిటీ సభ్యులు ను ఎన్నుకున్నట్లు తెలిపారు.



## సీట్లు...పాట్లు



**విశాఖపట్నం, నవభూమి:-** 'రామ్‌నగర్‌కు చెందిన రాజాన కుందన కృతిక్‌కు రెండో విడతలో చినవాల్తేరులోని కోటక్ స్కూలులో ఒకటో తరగతిలో విద్యా హక్కు చట్టం కింద ఉచిత సీటు వచ్చింది. బాలుడిని తీసుకుని తల్లి పాఠశాలకు వెళితే కంప్యూటర్ కోర్సు కోసం రూ.15 వేలు ఫీజు చెల్లిస్తేనే అడ్మిషన్ ఇస్తామని యాజమాన్యం చెప్పింది. కంప్యూటర్ ఫీజు ఏటా చెల్లించాలని చెప్పడంతో అంత స్థోమత లేక వెనక్కి వచ్చేశారు.''పెదగదిలికి చెందిన నక్కిన చరణ్‌తేజ ఎంవీపీ కాలనీలోని ఆళ్వార్‌దాసు పబ్లిక్ స్కూలులో ఒకటో తరగతిలో ఉచిత సీటు కేటాయించారు. దీంతో బాలుడిని తీసుకుని తల్లిదండ్రులు పాఠశాలకు వెళితే...ఇంటికి పాఠశాల మూడు కి.మీ. కంటే ఎక్కువ దూరంలో ఉన్నందున ప్రవేశం ఇవ్వలేమని యాజమాన్యం చెప్పింది.'కేంద్ర ప్రభుత్వం 2011లో తీసుకువచ్చిన విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యా శాఖ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలి. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ప్రభుత్వమే ఫీజులు చెల్లిస్తుంది. గత మూడేళ్ల నుంచి రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలు అవుతోంది. అయితే కొన్ని పాఠశాలలు మాత్రం ఉచిత ప్రవేశాలకు మోకాలడ్డుతున్నాయి. విద్యా శాఖ అధికారులు జోక్యం చేసుకున్నా ససేమిరా అంటున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం విశాఖ జిల్లాలో గ్రామ/వార్డు సచివాలయాల్లో సుమారు ఆరు వేల మంది ఆన్‌లైన్‌లో ఒకటో తరగతిలో ఉచిత సీట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం పేద వర్గాలకు చెందిన పిల్లలకు మాత్రమే సీట్లు కేటాయిస్తారు. విద్యార్థి నివసించే ఇంటి నుంచి మూడు కిలోమీటర్ల దూరంలోపు ఉన్న పాఠశాలలను మాత్రమే దరఖాస్తు సమయంలో ఎంపిక చేసుకోవాలి. ఈ విధంగా మొదటి విడత నిర్వహించిన లాటరీలో 3,100 మంది పిల్లలను అర్హులుగా గుర్తించి ఒకటో తరగతిలో సీట్లు కేటాయించారు. వీరిలో 2,118 మందికి ప్రైవేటు పాఠశాలలు ప్రవేశాలు కల్పించాయి. మరో 882 మందికి పలు కారణాలతో సీట్లు ఇవ్వడానికి ప్రైవేటు యాజమాన్యాలు నిరాకరించాయి. రెండో విడతలో లాటరీలో 613 మందికి సీట్లు కేటాయించగా, సుమారు 600 మందికి ఆయా పాఠశాలల యాజమాన్యాలు ప్రవేశాలు కల్పించాయి.

## ఉద్యోగాలకు 51 మంది ఎంపిక



**రాయదుర్గం నవభూమి:-** స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాకు 120 మంది అభ్యర్థులు హాజరు కాగా అందులో 51 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ సంస్థ ఛైర్మెన పర్సన దీపక్‌రెడ్డి, నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి పీవీ ప్రతాపరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ నరసింహారెడ్డి మాట్లాడారు. ఈ జాబ్‌మేళాలో 10 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. ఇందులో డీఆర్‌డీఏ సీడాప్ సావిత్రమ్మ, ఏపీ ఎస్ఎసడీసీ కో-ఆర్డినేటర్ రాము పాల్గొన్నారు.

## సంస్థాగతంగా బలోపేతమే లక్ష్యం



**కవిటి, నవభూమి:-** గ్రామస్థాయిలో కమి టీలు ఏర్పాటుచేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని ఇచ్ఛాపురం నియోజక వర్గ టీడీపీ పరిశీలకులు పి.విఠల్, ఎల్.కామేష్, డి. తాతారావు తెలిపారు. శనివారం రామయ్యపుట్టుగలో నియోజకవర్గంలోని స్థాయి మండలకమిటీ ప్రతినిధు లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విఠల్ మాట్లాడుతూ మండలస్థాయిలో ఏర్పాటుచేసిన కమి టీలతోచర్చించి గ్రామ,బూత్ స్థాయిల్లోకమిటీలతోపాటు యూనిట్ కన్వీనర్,కో కన్వీనర్ల నియామకం త్వరగా పూర్తిచేస్తామన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడినా పార్టీ కార్యకర్తలకు సరైన న్యాయం జరగడంలేదని కొందరు మండలనేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కార్య క్రమంలో ఏఎంసీ చైర్మన్ మణిచంద్రప్రకాష్, కవిటి, ఇచ్ఛాపురం, కంచిలి మండల పార్టీఅధ్యక్షులు పి.కృష్ణారావు, పద్మనాభం, తవిటయ్య, రామారావు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి: ఎమ్మెల్యే

**అరసవల్లి, నవభూమి:-**మహిళలు అన్నిరంగాల్లో రాణిం చాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. శనివారం శ్రీకాకుళంలోని మెప్మా కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో స్యామ్ సంగ్ ట్యాబ్‌లు, స్కానర్లు, డివైజర్లను ఆర్పీలకు అందజేశారు. ఈసందర్భం గా మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వంఅండగా ఉంటుం దని తెలిపారు. అలాగే శ్రీకాకుళం లోని ఎస్పీ బంగా దగ్గర గల శ్రీకా కుళం రంగస్థల కళాకారుల సమాఖ్య నూతన భవనంప్రారంభించారు. కార్య క్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీంఎజే బాబు, కళాకారుల సమాఖ్య సభ్యులు పన్నాల నరసింహమూర్తి, రామచంద్ర దేవ్, చిట్టి నాగభూషణరావు, కవ్వాడి సుశీల, జయమ్మ పాల్గొన్నారు.



## మత్స్యావతారంలో జగన్నాథుడు

**విశాఖపట్నం, నవభూమి:–** జిల్లాలో తహశీల్దారు కేడర్ బదిలీల్లో కొన్ని మార్పులు చేశారు. గాజువాక తహశీల్దారు తోట శ్రీవల్లిని గతంలో వీఎంఆర్‌డీఏ స్పెషల్ తహశీల్దార్‌గా బదిలీ చేశారు. ఇప్పుడు ఆమెను ఆనందపురం తహశీల్దారుగా నియమించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి వచ్చిన ఎంవీవీ ప్రసాద్‌ను గతంలో కలెక్టరేట్‌లో నియమించారు. ఇప్పుడు సీతమ్మధార తహశీల్దార్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి పెందుర్తి తహశీల్దారుగా బదిలీ అయిన టి.రామకృష్ణను వీఎంఆర్‌డీఏ స్పెషల్ తహశీల్దారుగా, విజయనగరం జిల్లా నుంచి విశాఖ జిల్లాకు కేటాయించిన బి.గురుమూర్తిని కలెక్టరేట్‌లోని భూ పరిరక్షణ విభాగం స్పెషల్ తహశీల్దారుగా నియమించారు. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఇచ్చిన ఆదేశాల మేరకు శనివారం రాత్రి డీఆర్వో ఉత్తర్వులు జారీచేశారు. గాజువాక, పెందుర్తిల్లో డీటీలుగా ఉన్న బి.శ్రీనివాస్, ఎ.సంతోష్‌లకు ఆయా మండలాల్లో తహశీల్దార్లుగా అదనపు బాధ్యతలు అప్పగించారు.తహశీల్దారు కొలువు కోసం శ్రీవల్లి పట్టు భూపరిపాలనా ముఖ్య కమిషనర్ కార్యాలయం నుంచి రెండున్నరేళ్ల క్రితం విశాఖ జిల్లాకు వచ్చిన తోట శ్రీవల్లి పద్మనాభం, గాజువాకల్లో తహశీల్దారుగా పనిచేశారు. ఈనెల తొమ్మిదో తేదీన జరిగిన బదిలీల్లో ఆమెను గాజువాక నుంచి వీఎంఆర్‌డీఏ స్పెషల్ తహశీల్దారుగా నియమించారు. ఆ పోస్టులో చేరేందుకు ఆమె ఇష్టపడలేదు. సీసీఎల్ఏ నుంచి వచ్చిన తాను తహశీల్దారు తప్ప ఇతర పోస్టుల్లో పనిచేస్తే సర్వీస్‌కు ఉపయోగపడదని చెబుతూ జిల్లాలో కీలకమైన ఆనందపురం మండలంలో అవకాశం దక్కించుకున్నారు. ఈ విషయంలో అమరావతి స్థాయి నుంచి ఒత్తిడి వచ్చినట్టు ప్రచారం సాగుతుంది.

## ఇంద్ర వైభవం



**విజయవాడ–నవభూమి:–**ఇంద్రకీలాద్రి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా తొలిదశ విస్తరణలో అర్జునవీధికి అభిముఖంగా మొత్తం 187 ఇళ్లను తొలగించారు. ఆ తర్వాత దేవస్థాన అధికారులు ప్రహరీ నిర్మించారు. ఈ భూసేకరణ వల్ల మహామండపం వద్ద ప్రాంతం విశాలంగా మారింది. అలాగే, అన్నదానసత్రం, లడ్డూపోటు కేంద్రాలను ఏర్పాటు చేశారు. కొత్తగా భవనాలు నిర్మిస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతం మళ్లీ ఇరుగ్గా మారింది. మాస్టర్‌ప్లాన్ ప్రకారం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది. దీంతో రానున్న రోజుల్లో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రెండోదశ విస్తరణకు శ్రీకారం చుట్టారు.రెండో దశలో..ప్రస్తుత మహామండపం నుంచి మల్లేశ్వరస్వామి ఆలయం దిగువన ఉన్న ప్రాంతం మొత్తాన్ని రెండో దశలో భాగంగా భూసేకరణ జరపాలని దేవస్థాన అధికారులు నిర్ణయించారు. దేవదాయ శాఖ ద్వారా ప్రాథమిక ప్రతిపాదన పంపగా, ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. రెండో దశలో కేవలం నాలుగు ఇళ్లే భూ సేకరణలో ఉన్నాయి. గోసాల వద్ద రాజస్థాన్ స్కూల్‌తో పాటు అడపా రాములు మునిసిపల్ స్కూల్ ఉంది. ఇవి రెండూ అతిపెద్ద విస్తీర్ణంలో ఉన్నాయి. ఈ రెంటినీ తొలగించాల్సి ఉంటుంది. అడపా రాములు మునిసిపల్ స్కూల్‌లో పిల్లలు లేకపోవటంతో మూసివేసే పరిస్థితి ఉంది. దీంతో ఈ స్కూల్ తొలగింపు విషయంలో ఇబ్బంది తలెత్తదు. కార్పొరేషన్ అధికారులతో చర్చిస్తే సరిపోతుంది. కాగా, రాజస్థాన్ స్కూల్ నిర్వాహకులతో సంప్రదింపులు జరపాల్సి ఉంటుంది. వీరికి ప్రత్యామ్నాయంగా మరోచోట స్కూల్ నిర్వహించుకోవటానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలి. నాలుగు ఇళ్లే కాబట్టి రెవెన్యూ శాఖ ద్వారా సంప్రదింపులు జరపటం కష్టమైన పనికాదు. ఈ రెండు స్కూళ్ల భూములను తీసుకోగలిగితే, కనకదుర్గానగర్‌ను విస్తరించే అవకాశం తేలికే.మూడో దశలో..మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇంద్రకీలాద్రి సమగ్రాభివృద్ధికి మూడో దశ భూములు కూడా అవసరం. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద ఆలయమైన ఇంద్రకీలాద్రికి అశేషసంఖ్యలో భక్తులు వస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు తిరుపతి తరహాలో ఇక్కడ కాటేజీలు అందుబాటులో లేవు. కనకదుర్గానగర్ దిగువన తగిన స్థలం ఉంటే ఇక్కడ మల్టీప్లెక్స్‌లతో కూడిన కాటేజీలను ఏర్పాటు చేయవచ్చు. దీనివల్ల విజయవాడ వచ్చినవారు రెండు, మూడు రోజులు ఇక్కడే గడిపే అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇస్తే మూడోదశ విస్తరణకు కూడా ఇదే మంచి తరుణం.

## విత్తన కందుల పంపిణీ



**గుమ్మఘట్ట, నవభూమి:–**మండలంలోని పూలకుంటలో ఉచితంగా విత్తన కందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు రూ. కోటి విలువచేసే కందులను రైతులకు ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి తల్లికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనాన్ని ప్రభుత్వం అందజేసి తన హామీని నిలుపుకుందన్నారు. ఈ సందర్భంగా తల్లికి వందనం లబ్ధిదారులతో కలిసి కేట్ చేసి.. వారికి శుభాక్షాంక్షలు తెలిపారు. ఇందులో మార్కెట్‌యార్డు ఛైర్మన హనుమంతరెడ్డి, వైస్ ఛైర్మన దానవేంద్ర, కన్వీనర్ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇనచార్జి కాలవ సన్నన్న, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత నేరస్థులపై నిఘాపెట్టాలి: ఎస్పీ




**శ్రీకాకుళం నవభూమి:–**ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీట్ సిస్టమ్‌ను పటిష్టంగా అమలుచేసి సెస్పెక్ట్, రౌడీషీటర్లు, పాత నేరస్థులపై నిరంతరం నిఘా పెట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆదేశించారు.శనివారం శ్రీకాకుళంలో పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, బీట్ సిస్టం అమలు, విజిబుల్ పోలీ సింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్స్,సంకల్పం, నాన్ బె యిల్‌బుల్ వారెంట్లు, ముఖ్యమైన గ్రేవ్ కేసులు దర్యాప్తు, అరెస్టు, ప్రాపర్టీసిజ్ తదితర అంశా లపై ఎస్పీ నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పబ్లిక్ గ్రీవెన్స్‌లో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా పరిష్కరించాలని కోరారు.నాన్ బెయిల్‌వారెంట్స్ వీలైనంత వరకు అమలు చేసి న్యాయస్థానంలో హాజరుపరాచాలనికోరారు. ఎస్సీ, ఎస్టీ, పోక్సో కేసుల్లో పారదర్శ కంగా దర్యాప్తు పూర్తిచేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలన్నారు. కాగా ప్రాపర్టీ కేసులు, ప్రాపర్టీ రివకరీ, ముద్దాయిలు అరెస్టు, చాకచక్యంగా చేధించడం, ముఖ్యమైన కేసుల్లో ప్రతిభ చూపిన టౌన్ సీఐ పైడిపునాయుడు, సీసీఎస్ సీఐ సూర్యచంద్రమౌళి, పాతపట్నం సీఐ రామా రావు, సైబర్‌సెల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు హరికృష్ణ, రాము, మధుసూదన్, గోపూర్, హెచ్‌సీ,కానిస్టేబుల్ వారికి ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు. సమా వేశంలో అదనపు ఎస్పీలు కేవీ రమణ, పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు వివేకానంద, అప్పారావు, ప్రసాదరావు, ఏవో గోపీనాథ్, ఎస్‌బీ సీఐ ఇమ్మన్యుల్ రాజు, డీసీఆర్‌బీ సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ఒకరి రక్తదానం..

# మరొకరికి ప్రాణదానం

- దయా డాట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- మదీనా గ్రూప్ ఆఫ్ అధినేత షేక్ ఇంతియాజ్
- దయా డాట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హుస్సేన్ కీర్మనీ







**నెల్లూరు,జూన్ 29,(అక్షర సాగరమ్)::**నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాల్లో గాయపడి రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని,అలాగే గర్భవతులు బిడ్డను జన్మనిచ్చే సమయంలో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని.. అటువంటి వారికోసం నేటి యువత ముందుకొచ్చి.. రక్తదానం చేసి.. ప్రాణదాతలు అవ్వాలని,ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ షేక్ ఇంతియాజ్ తెలియజేశారు.దయా డాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు ప్రాంతం దగ్గర ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ షేక్ ఇంతియాజ్, రెడ్ క్రాస్ కన్వీనర్ అజయ్ బాబు,వైస్ చైర్మన్ జనార్ధన్ రాజులు పాల్గొని.. దయా డాట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హుస్సేన్ కీర్మనీ,ఫౌండేషన్ సభ్యులతో కలిసి లాంఛనంగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.రక్తదానం చేసిన రక్తదాతలకు రెడ్ క్రాస్, దయా డాట్ ఫౌండేషన్ ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారుఅనంతరం ముఖ్య అతిథులందరికీ దయా డాట్ ఫౌండేషన్ సభ్యులందరూ కలిసి శాలవాలతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్ఛాలు అందజేసి.. మెమెంటోలను అందజేశారు.ఈ సందర్భంగా మదీనా వాచ్ గ్రూప్ చైర్మన్ షేక్ ఇంతియాజ్ మాట్లాడుతూ దయా డాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ ఉచిత రక్తదాన శిబిరంలో పాల్గొని.. రక్తదానం చేసిన రక్తదాతలకు అభినందించారు.సమాజానికి ఏదో సేవ చేయాలని ఉద్దేశంతో యువకులందరూ ఒక వేదిక ఏర్పాటై దయా డాట్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి.. ఎన్నో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.దయా డాట్ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని.. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు..దయా డాట్ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలలో తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.అనంతరం దయా డాట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు హుస్సేన్ కీర్మనీ మాట్లాడుతూ దయా డాట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరానికి విచ్చేసిన ముఖ్య అతిథులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ ఉచిత రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది రక్తదాతలు రక్తదానం చేశారన్నారు. రక్తదానం చేసిన రక్త దాతలు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ఇటువంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో దయా డాట్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్లు ఆంటోనీ విలియం,సయ్యద్ సలీం,ఫౌండేషన్ సభ్యులు మస్తాన్ కీర్మనీ, వేణు,ఖాదర్ మస్తాన్,మీరా మొహిద్దిన్, చెన్నకేశవ,ఆశిక్,వినయ్,తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల హక్కులను

# కాలరాస్తున్న కూటమి ప్రభుత్వం

- హర్యానాలో జరిగే సదస్సుకు వైయస్సార్సీపి మేయర్లు, చైర్మన్లు లేకుండా కుట్ర
- అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం




**అనంతపురం: జూన్ 29 నవభూమి** కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తుందని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీమ్ ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జులై 3, 4 తేదీల్లో హర్యానాలోని గురు గ్రామ్ లో " రాజ్యాంగ ప్రజాస్వామ్యం మరియు జాతి నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర " అనే అంశం మీద రెండు రోజులపాటు జాతీయ సదస్సు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలోని మేయర్లు,చైర్మన్లు, డిప్యూటీ మేయర్లు, డిప్యూటీ చైర్మన్లు కు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వము నిర్ణయిస్తేచంద్రబాబు సర్కార్ మాత్రం వైయస్సార్సీపీ మేయర్లు, డిప్యూటీ మేయర్లు,డిప్యూటీ చైర్మన్లు కు అవకాశం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వంకు చెందిన వారికి మాత్రమే ఇవ్వడం దారుణం అన్నారు.వైఎస్సార్ సీపీ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లను పక్కనపెట్టడంపై అనంతపురం మేయర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ఏకపక్షంగా ఉంది అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలని ప్రశ్నించారు.నలభై ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు కు ప్రతిపక్ష పార్టీ లకు చెందిన ప్రజాప్రతినిధులను గౌరవించటం తెలియలేదా? అని మేయర్ నిలదీశారు.కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది అనడానికి ఇంతకంటే ఇంకా ఏమి నిదర్శనం కావాలన్నారు. రాజ్యాంగపరంగా మాకు కల్పించిన మా హక్కులను కాలరాస్తోంది అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి విజయవాడ, అనంతపురం, కడప, తిరుపతి మేయర్లకు ఆహ్వానం అందక పోవడం దురదృష్టకరం అన్నారు.చంద్రబాబు ఏకపక్ష విధానాలపై కేంద్రం స్పందించాలి అని ఆయన డిమాండ్ చేశారు.వైఎస్సార్ సీపీ కి చెందిన మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లకు అంతర్జాతీయ గుర్తింపు ఉంది అని ఓసారి కూటమి ప్రభుత్వం పరిశీలించుకోవాలన్నారు. గతంలోనే తాను రష్యా, ఇరాన్లలో జరిగిన సెమినార్లకు వెళ్లొచ్చా అన్నారు. అదేవిధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి బ్రెజిల్ సదస్సు కు కూడా నాకు ఆహ్వానం వచ్చిందన్నారు . రాజకీయ ముఖ్యం కాదని ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నగరాలు, పట్టణాలు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి కక్ష సాధింపు చర్యలు, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను అన్నింటిని ప్రజలందరూ చూస్తున్నారని ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మంచి కిక్కు ఇచ్చే కల్చర్



**విజయవాడ నవభూమి:–**అమరావతి రాజధానిగా రూపుదిద్దుకుంటున్న తరుణంలో విజయవాడ కూడా మెట్రోపాటిలిన్ నగరాల జీవనశైలికి దగ్గరవుతోంది. చాలాకాలంగా నగరంలో నైట్ కల్చర్ ఎక్కువవుతుండటంతో అర్ధరాత్రి 12 దాటినా నచ్చిన ఫుడ్ దొరుకుతుంది. ఒక్కసారిగా మారిపోయిన జీవనశైలి మద్యం రంగంలోనూ వినూత్న మార్పులను తీసుకొచ్చింది. ఇంటర్నేషనల్ మద్యం బ్రాండ్లను రుచి చూడాలనుకునే మందుబాబులకు నగరంలో అన్ని వెరైటీలు లభిస్తున్నాయి. ఫ్రాన్స్, స్కాట్లాండ్, మెక్సికో, జర్మనీ తదితర దేశాల మద్యం బ్రాండ్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పులకు అనుగుణంగా లిక్కర్ మార్ట్‌లు రూపుదిద్దుకుంటున్నాయి. తాజాగా బెంజిసర్కిల్ దగ్గర ఏర్పాటు చేసిన 'రా లిక్కర్ హెవెన్' మద్యం మార్ట్‌లో ఫైవ్‌స్టార్ కేటగిరీ కింద విక్రయాలు జరుగుతున్నాయి. గాయత్రీనగర్‌లో మరో మాల్ ఏర్పాటుకు సన్నాహాలు కూడా జరుగుతున్నాయి. గతంలో ఇలాంటి తరహా లిక్కర్ అవుట్‌లెట్ ఒకటి డీవీ మానర్ రోడ్డులో ఏర్పాటు చేశారు. ఎవరు ఏది తాగినా సరే.. అందరూ డిగ్నిఫైడే అనిపించుకునేలా ఈ స్టోర్స్‌ను ఇంద్రభవనాల్లా సిద్ధం చేస్తున్నారు.రూ.27 వేల నుంచి రూ.7 లక్షల వరకు..బెంజిసర్కిల్ దగ్గర ఏర్పాటు చేసిన రా లిక్కర్ హెవెన్ లిక్కర్ మార్ట్ ఇంద్రభవనాన్ని తలపిస్తుంది. ఫైవ్‌స్టార్ హోటల్‌ను తలదన్నేలా ఉంటుంది. ఇక్కడ అన్ని రకాల మద్యం బ్రాండ్లు దొరుకుతాయి. స్వదేశీ మద్యంతో పాటు విదేశీ బ్రాండ్లు ప్రత్యేకం. సాధారణ, మధ్యతరగతి ప్రజల నుంచి మిలియనీర్ వరకు అందరూ కొనేందుకు వీలుగా అన్ని రకాల మద్యం బాటిళ్లు ఇక్కడ లభిస్తాయి. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలకు కూడా ఇవి అందుబాటులో ఉంచాలన్న ఉద్దేశంతో రూ.190 నుంచి లోకల్ మద్యం బ్రాండ్స్ అందుబాటులో ఉంచారు. ఈ మార్ట్‌లో ప్రీమియం బ్రాండ్లు మాత్రమే అమ్ముతారు. ఈ ప్రీమియం బ్రాండ్లలో రెడ్ వైన్, బ్రాందీ, విస్కీ, రమ్, జిన్, వోడ్కా, బీర్ వంటి విదేశీ బ్రాండ్లు ఉంటాయి. వీటి ధర కనిష్టంగా రూ.27 వేల నుంచి గరిష్టంగా రూ.7.33 లక్షల వరకు ఉంటుంది. ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ 13 బ్రాండ్ బాటిల్ ధర రూ.7.33 లక్షలు ఉంది. రేమి మార్టిన్ బాటిల్ రూ.68 వేలకు లభిస్తుండగా, స్కాట్లాండ్‌కు చెందిన ది సింగిల్ టన్ బాటిల్ రూ.10,300, జర్మనీకి చెందిన జాగర్ మార్టర్ రూ.5,040, మెక్సికోకు చెందిన టకీలా బ్రాండ్ బాటిల్ రూ.4,300, బ్లూ లే బుల్ రూ.37 వేలు, రాయల్ సెల్యూట్ రూ.28 వేలు వంటి బ్రాండ్స్ కూడా ఇక్కడ ఉన్నాయి. త్వరలో ప్రారంభంకానున్న ఈ మార్ట్‌లో మరిన్ని విదేశీ బ్రాండ్స్ వచ్చే అవకాశం ఉంది. నచ్చిన బ్రాండ్స్ కొనుక్కుని ఇంటికి తీసుకెళ్లవచ్చు. తాగటానికి అనుమతి లేదు. వీటితో పాటు విదేశీ సిగార్స్, లైటర్స్ కూడా విక్రయిస్తారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**రాయదుర్గం నవభూమి:–**మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు స్థానిక వినాయక కూడలి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. జీఓ నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం రూ. 24,500 ఇవ్వాలని, హెల్త్ అలవెన్స, రిస్క్ అలవెన్సులు ఇవ్వాలని, ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలనుకుంటే ముందుగా మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వర్తింపజేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే జూలై 4న చలో విజయవాడ కార్యక్రమంతో పాటు నిరవధిక సమ్మె చేపడతాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన అధ్యక్షుడు తిప్పేరుద్ర, నాయకులు నరసింహులు, మైలారి, శివానంద, శ్రీనివాసులు, రాము పాల్గొన్నారు.

# వీఆర్వో, సర్వేయర్ల చేతివాటం - దళితుల భూములకు ఎసరు?

- పైసలు ఇస్తేనే కొలతలు
- వీఆర్వో కలిస్తే బేరం సులభం



**ఒంగోలు, నవభూమి :** కూలి నాలి చేసుకుని, తినితినక కొంచెం కొంచెం కూడబెట్టుకున్న డబ్బుతో దళితులు కొనుక్కున్న భూమిని కూడా కొందరు రెవిన్యూ అధికారుల చేతివాటంతో అగ్రవర్గాల వారికి వశపరచడం చూస్తూనే ఉన్నాం. దావగూడూరు గ్రామంలో దళిత వర్గానికి చెందిన ఓ వ్యక్తి సుమారుగా 40 సంవత్సరాల క్రితం ఎ 0.18 భూమిని కొనుగోలు చేశారు. అడంగల్ లో కూడా అప్పుడే చేర్చారు. దీంతోపాటు మండల తహసిల్దార్ నుండి మంజూరు చేయబడిన భూమి యాజమాన్యపు హక్కు పత్రము ( టైటిల్ డీడ్ ) కూడా పొందియున్నారు. గత 30 సంవత్సరాల నుండి ఆయన సంబంధీకులు ఆ స్థలంలో ఇండ్లు నిర్మించుకొని, కూలి చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఆరు నెలల క్రితం మా భూమిని కొలిచి హద్దురాళ్ళు వేయవలసినదిగా వీఆర్వో, సర్వేయర్ ను వీరు కోరారు. అందుకు వీఆర్వో కొలతలకు రావలంటే ఖర్చు అవుతుందని చివరికి 5 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. వారు అడిగిన పైసలు తీసుకుని వీఆర్వో ఎన్. నెహేమియా, సర్వేయర్ బి. సురేష్ కొలతలు వేయాలని దావగూడూరు గ్రామం వచ్చారు. అప్పుడు మొదలైంది అసలు సమస్య. అదేమంటే ఈ స్టలానికి ఆనుకొని అగ్రవర్గానికి చెందిన మరో వ్యక్తికి ఎ 0.05 భూమి ఉన్నది. ఆయన మాకు ఎ 0.10 సెంట్లు భూమి వుందని వచ్చారు. రికార్డుల ప్రకారం మీది 0.05సెంట్లు మాత్రమే ఉందని వారు చెప్పారు. ఈరోజు కాదు కొలతలకు మళ్ళీ వస్తామని చెప్పి వారు వెళ్లి పోయారు. 21.05.2025 తేదీన కొలతలు వేసి హద్దు రాళ్లు వేయించాలని ఎమ్ ఆర్వో కి అర్జీ పెట్టుకుంటే సర్వేయర్ సురేష్ ఏదో ఒక సాకు చెప్పి, చివరికి నోటీసులు పంపించారని బాధితులు తెలిపారు. కొలతలు సమయానికి మళ్ళీ ఒక సాకు దొరికిందట. నోటీసులు జారీ చేసిన ప్రకారం అప్పటికే నాలుగు సార్లు వాయిదా వేసి చివరికి 22.06.2025 తేదీన మండల సర్వేయర్ లేకుండా వీఆర్వో నెహేమియా, గ్రామ సర్వే సహాయకులు సురేష్ కొలతలు వేయాల్సిన స్థలం దగ్గరికి రాకుండా ఉదయం 10:00 గంటలకు ఊరి లోపలకు వెళ్లారు. అక్కడ ఏమి మంతనాలు జరుపుకున్నారో లేక ముడుపులు అందుకున్నారో తెలియదు గానీ మధ్యాహ్నం 2:00 గంటలకు ఆ స్టలం దగ్గరికి వచ్చి కొలతలకు వారు సహకరించటం లేదని చెప్పివెళ్లినట్లు బాధితులు తెలిపారు. అదే విషయం వ్రాత పూర్వకముగా ఇవ్వమని బాధితులు అడిగితే రేపు ఎంఆర్వో కి ఇస్తామని సురేష్ చెప్పినట్లు తెలిపారు. రెండు రోజుల తరువాత ఇప్పటికి రెండుసార్లు మాత్రమే నోటీసులు ఇచ్చాము గనుక మూడవసారి నోటీసులు ఇచ్చి వారు సహకరించేకపోతే అప్పుడు వ్రాతపూర్వకంగా ఇద్దామని మండల సర్వేయర్ చెప్పారని సురేష్ కాలయాపన చేస్తున్నారని బాధితులు బాధను వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎ0.05 సెంట్లు భూమి కలిగిన అగ్రవర్గానికి చెందిన వ్యక్తిని రెచ్చగొట్టి కొందరు స్వార్ధపరులు ఆన్లైన్ లో ఎ 0.10 సెంట్లు ఎక్కించమని మండల అధికారుల చుట్టూ తిరుగుతున్నట్లు సమాచారం. ఆ విస్తీర్ణం మొత్తం ఎ 0.23 సెంట్లు ఉంటే, రికార్డు ప్రకారం ఎ 0.18 సెంట్లు దళితులకు సంబంధించినది కాగా, మిగతా ఎ 0.05 సెంట్లు మీది అని అగ్రకులస్తులకు సంబంధించిన వ్యక్తికి చెప్పిన విఆర్ఓ, సర్వేయర్ ఒక్కసారిగా ప్లేటు ఫిరాయించి వారికి వత్తాసు పలకడంలో ఆంతర్యం ఏమిటి అని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా కనిపిస్తున్న ఆ స్థలంలో అగ్ర వర్గానికి చెందిన వ్యక్తి అనుభవంలో ఉన్నట్లు వీఆర్వో వ్రాసి ఇస్తానన్నట్లు కూడా సమాచారం. మరి కొన్ని రోజులు కొలతలు వేయకుండా కాలం గడిపితే క్రొత్త స్టాఫ్ వస్తారు అప్పుడు ఆన్లైన్లో ఎ 0.10 సెంట్లు ఎక్కించడానికి వీలవుతుందని వీరు సలహాలిస్తున్నట్లు పలువురు చెప్పుకుంటున్నారు. గ్రామంలో నిజాయితీగా ఉన్న అగ్రకులస్తులు కొందరు మాత్రం దళితులకు వారు చేస్తున్న అన్యాయాన్ని సహించలేక, అలాగని ఎదురు చెప్పలేక బాధపడుతున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు దీనిని పరిశీలించి దళితులకు న్యాయం చేయవలసినదిగా వారు కోరుచున్నారు.



